# డిసెంబర్ ముప్పయి ఒకటి

కథ

జి. సరస్వతి



న్యూయార్క్‌లో విమానమెక్కినప్పటినించి నా మనసు చేసే తొందర చూస్తుంటే నాలుగేళ్లపాటు నా వాళ్లను చూడకుండా ఎలా ఉండగలిగానా? అనిపించింది. ఇంటికి ఫోను చేసిన ప్రతిసారి, ''బాగున్నావా వాసూ? ఎప్పుడొస్తావు? నిన్ను చూడాలని తపించిపోతున్నామురా'' అనేది అమ్మ. నాన్న, చెల్లి కూడా అలాగే మాట్లాడేవారు. వాళ్ల మాటలు వినగానే నాకు రెక్కలు కట్టుకొని ఇండియాలో వాలాలనిపించేది.

''నాకూ మిమ్మల్నందర్నీ చూడాలని ఆత్రుతగా ఉందమ్మా! ఉద్యోగంలో బాగా సెటిల్డ్రొక్కుకున్నాక వస్తే ఆనందంగా గడపగలననిపిస్తూంది'' అనేవాడిని.

''తప్పకుండా అలాగే చెయ్యి వాసూ! ఆరోగ్యం జాగ్రత్త. ఉండనామరి'' అంటూ ముగింపు మాటలు చెప్పేది అమ్మ.

అమ్మ, నాన్న, చెల్లి తర్వాత నాకత్యంత ఆప్తుడైన మిత్రుడు వివేక్‌తో మాట్లాడేవాడిని.

''అమెరికాలో ఉద్యోగం చేస్తున్నావు. బాగానే ఉంది. అమెరికా అమ్మాయిని మాత్రం కట్టుకోకేం'' అనేవాడు వివేక్ నవ్వుతూ.

''నేను ప్రతి ఆదివారం ఫోను చేస్తున్నాను. ప్రతిసారీ మళ్లీ హెచ్చరిక చేస్తున్నావు. అంటే వారం తిరిగే లోపల పెళ్లి చేసుకుంటానని భయమా?''

''ఏమో! ఇది స్పీడు యుగం కదా!''

''స్పీడు యుగమైనా డేటింగు తరువాతనే కదా పెళ్లి! డేటింగు చాలా స్లోగా జరిగే వ్యవహారం కదా!''

''నువ్విప్పటికే డేటింగు మొదలుపెట్టలేదని గ్యారంటీ ఏమిటి?'' అనేవాడు.

''డేటింగులో మునిగిపోయిన వాడికి ఫోను చెయ్యి టానికి తీరికుంటుందా? నీ హెచ్చరికను నేను మర్చిపోను. మర్చిపోలేను వివేక్! ఎందుకంటే నువ్వు నా ఫ్రెండు, ఫిలాసఫర్ అండ్ గైడ్‌వి'' అంటూంటే నా గొంతు ఉద్వేగంతో పూడుకుపోయేది.

''అంత పెద్ద మాటలెందుకు వాసూ! నన్ను మీ ఏమిరెంటి అబ్బాయిగా గుర్తుపెట్టుకుంటే చాలు!'' అతని గొంతులోని ఆర్ద్రత నా గుండెను తాకేది.

రైల్వే కాలనీలో మా ఎదురిల్లే వివేక్ వాళ్లది. కాలనీలో పిల్లలందరికీ వివేక్ అంటే ఇష్టం. అందరినీ ఒక్క తాటిమీద నడిపించేవాడు. తల్లిదండ్రుల మాటను ఖాతరు చెయ్యని పిల్లలు కూడా వివేక్ మాటలతో తప్పు తెలుసుకుని మంచిదారిలో పడేవారు. అంచేత పెద్దవాళ్లు కూడా వివేక్‌ను అభిమానించేవారు.

వివేక్ నాకంటే నాలుగేళ్లు పెద్ద. నేను ప్లస్ టూ చదివే నాటికే వివేక్ ఎం.కాం. ప్రైవేటుగా చదువుతూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూ ఉండేవాడు. వివేక్ నన్ను స్వంత తమ్ముడిలాగా చూసుకునేవాడు.

ఆ ఏడాది డిసెంబరు ముప్ఫై ఒకటవ తేదీ నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని రోజు. ఎందుకంటే?

★ ★ ★

ఆ రోజు సాయంత్రం నేను వివేక్ దగ్గరికి వెళ్లాను.

''మా క్లాస్‌మేట్స్‌తో న్యూ ఇయర్ సెలబ్రేట్ చేసు కోవటానికి వెళ్తున్నాను వివేక్'' అని చెప్పేను మాటల మధ్యలో.

''ఎక్కడేమిటి పార్టీ?'' అడిగేడు వివేక్.

''మా క్లాస్‌మేటు సుధీర్ ఇంట్లో''

''స్వంత ఖర్చుతో ఏర్పాటు చేశాడా?''

''కాదు. అందరూ కలిసి పెడుతున్నారు. నేను కూడా ఐదు వందలు పట్టుకొని వెళ్తున్నాను''

''అంత డబ్బు నీకెక్కడిది వాసూ?'' అడిగాడు వివేక్.

''పాకెట్ మనీలోది నాలుగు వందలుంది. పార్టీ గురించి చెప్తే అమ్మ వంద రూపాయలిచ్చింది''

అన్నాను.

"పార్టీలో ఏమిటి స  చేస్తారు?'' అని అడిగేడు వివేక్.

"ఖరీదైన ఫుడ్ ఉంట ంది. డ్రింక్స్ ఉంటాయి'' అన్నాను తడబడుతూ.

"అంటే? ఆల్కహాలా ''

"అవును. ఎందుకం  ఆశ్చర్యం వివేక్? అసలు వాళ్లంతా నెలకొకసారైనా  ో వంకతో డ్రగ్స్, డ్రింక్సు పెట్టుకొని పార్టీ చేసుకు ూ ఉంటారు. అమ్మా యిలు కూడా వాళ్లతో కల ు. నన్ను కలవమని చాలా సార్లు అడిగారు. సరదా  న్ని డబ్బు లేక ఇంతవరకు కలువలేదు'' అన్నాను.

"వాళ్లంతా బాగా ఉన్న వాళ్లు కాబోలు!'' అన్నాడు వివేక్.

"అవును. వాళ్లంతా  ర్లలో స్కూలుకు వస్తారు. విచ్చలవిడిగా డబ్బు ఖర పెడతారు. నేనే సామాన్య కుటుంబానికి చెందినవాడి ''

"తాహతుకు మించిన నా మీవాళ్లు నిన్నంత ఖరీదైన స్కూల్లో ఎందుకు చే ంచేరు?''

"మంచి స్కూల్లో  ి బాగా చదువుకొని పైకి రావాలని నాకెంతో ఆశగా ఉండేది. నన్ను నిరాశ పర చటం ఇష్టంలేక చేర్పించేరు'' అన్నాను.

"అవును కదా! మరి  వ్వు డ్రగ్స్‌కి, త్రాగుడికి అల వాటుపడ్డావని తెలిస్తే మీవ  గుండెలు బద్దలైపోవూ? వాళ్ల కష్టార్జితాన్ని నువ్వు బ  ా చదువుకొని పైకి రావడా నికి వాడుకోవాలి కాని దిగ ారడానికి వినియోగించడం అన్యాయం వాసూ''

"ఒక్కసారి సరదాగా పార్టీకి వెళ్లినంత మాత్రాన త్రాగుబోతునవీ, డ్రగ్ ఎ ని అయిపోతానా వివేక్?'' అన్నాను బాధగా.

"ఒక్కసారి కాదు మె  టిసారి అను. వాళ్లు తరుచుగా పార్టీలు చేసుకుంట  ఉంటారు కదా! ఇప్పుడె లాగూ వాళ్ల గుంపులో  రుతున్నావు కనుక నిన్ను రమ్మంటారు. ఒకసారి రు  చూసేక నీ మనసు అటు వైపు మళ్లీ మళ్లీ లాగుతు  ి. ఎందుకంటే చెడుకున్న ఆకర్షణ అలాంటిది. నీ  గ్గర డబ్బుండదు. అంచేత అబద్ధాలాడటానికి, అప్పు  య్యటానికే కాదు చివరకు దొంగతనం చెయ్యటానికి  కూడా వెనుకాడని దుస్థితి వస్తుంది. ఫస్టుర్యాంకులో  న్న నువ్వు లాస్ట్ ర్యాంకుకు దిగిపోయినా ఆశ్చర్యపడక  ్లేదు'' అన్నాడు వివేక్.

"పెద్దయ్యాక సొసైటీ  మెలగడం తెలియాలంటే ఇలాంటి పార్టీ  అవసరమంటు న్నారే'' అన్నాను.

"అలాంటి భ్రమకు  సై ఎంతోమంది పతనమైపోతున్నారు వా  ా! పెద్దయాక సొసైటీలో నెగ్గటానికి అల  టు చేసుకోవల సింది త్రాగి తందనాలు  క్కటం కాదు. కష్టపడి బాగా చదువుక  మంచి ఉద్యో గంలో స్థిరపడటం. ప్రల  ాలకు, వత్తిళ్లకు లొంగకుండా దిట్టమైన  నసుతో మెల గటం. వ్యసనాలకు బానిస  ైన వారికి నువ్వు తమ గుంపులో చేరలేదని అక్కసు ఉన్నా నీ వ్యక్తిత్వం మీద లోలోపల అపారమైన గౌరవం ఉంటుంది. విన్నెవ్వరూ వేలెత్తి చూపలేరు. ముసలమ్మలాగా నీతులు చెప్పేనని కోపం తెచ్చుకున్నావా వాసూ? పార్టీకి వెళ్లటానికే నిశ్చయించుకున్నావా?'' అడిగాడు ఆందోళనగా.

"ముందుచూపుతో నువ్వు చెప్పిన నిజాలు బ్రతుకు విలువను తెలియజెప్పాయి వివేక్! నేను పార్టీకి వెళ్లకూడదని నిర్ణయించుకున్నాను'' అన్నాను.

"చాలా సంతోషం వాసూ! ఇంకొక విషయం పార్టీకి రాలేదని నీమీద కోపం తెచ్చుకొని మీ క్లాస్‌మేట్సు నిన్ను వేధించవచ్చు. పట్టించుకోకుండా చదువుమీదనే దృష్టి నిలుపు?'' అన్నాడు వివేక్.

నేను ఇంజనీరింగు పూర్తి చేసి పై చదువులకు అమెరికా వెళ్లేనాటికి వివేక్ బ్యాంకు ఉద్యోగంలో స్థిరపడ్డాడు.

బొంబాయి ఎయిర్‌పోర్టులో విమానం ల్యాండవ గానే గతం నుండి బైటపడి దిగి మళ్లీ హైదరాబాద్‌కు వెళ్లే విమానమెక్కాను.

★ ★ ★

అమ్మ, నాన్న, చెల్లి, వివేక్ వాళ్లందరితో కబుర్లతో నాలుగు రోజులు గడిచిపోయాయి. అందరం కలిసి దేవాలయాలకు వెళ్లేము. సరదాగా పిక్నిక్‌లకు, షికార్లకు తిరిగేము. ఒకరోజు మాటల్లో "మా క్లాస్‌మేట్సు చాలా మంది కాంటాక్టులోకి వచ్చారు కానీ సుధీర్ గురించి ఏమీ తెలియలేదు. వాళ్ల పేరెంట్సుని కలిసి సుధీర్ ఎక్కడున్నాడో, ఏం చేస్తున్నాడో తెలుసుకోవాలని ఉంది'' అన్నాను వివేక్‌తో.

"సుధీర్ ఈ ఊళ్లోనే ఉండి బిజినెస్ చూసుకుంటున్నాడు'' అన్నాడు వివేక్.

"అలాగా! ఆ సంగతి నీకెలా తెలుసు? సుధీర్ గురించి నా ద్వారా వినడమే తప్ప పర్సనల్‌గా నీకతనితో పరిచయం లేదే'' అన్నాను ఆశ్చర్యంతో.

"లోనుకోసం మా బ్యాంకుకు వచ్చినప్పుడు పరిచయం అయింది'' అన్నాడు వివేక్. నేను నివ్వెరపోయాను.

వివేక్ ఇచ్చిన అడ్రసు పట్టుకొని తిరిగి సుధీర్‌ను కలిశాను. అతను నడుపుతున్నది చిన్న కేసెట్ల షాపు. నన్ను చూసి సాదరంగా ఆహ్వానించి కూర్చోబెట్టాడు. ఇదివరకటి పొగరు, నిర్లక్ష్యం అతనిలో మచ్చుకైనా కన్పబడలేదు. మొహంలో సౌమ్యత, గొంతులో ఆర్ద్రత ఉట్టిపడుతున్నాయి.

"బాగున్నావా వాసూ! ఎప్పుడొచ్చావు?''  కుశల ప్రశ్నలు వేశాడు.

"బాగున్నాను సుధీర్! నువ్వు ఇంజనీరింగ  నట్లు విన్నానే! ఇక్కడున్నావేమిటి?'' అని అడిగ

సుధీర్ దీర్ఘంగా నిట్టూర్చాడు. "నేను ఇం గులో చేరిన మాట నిజమే! కానీ అప్పటికే  కూరుకుపోయిన నేను చదువుపట్ల ఏమాత్ర చూపించలేదు. నేను చెడిందే కాక ఇంకా  డబ్బు మదుపు పెట్టి మరీ చెడగొట్టాను. కొం తరువాత కొందరు తప్పు తెలుసుకొని  మళ్లారు. కాని కొందరు మాత్రం పూర్తిగా పత వాళ్ల గుండెల్లో చిచ్చుపెట్టారు. ఎన్నిసార్లు  ఇచ్చినా నా చదువులోను, ప్రవర్తనలోను మార్పు  వడంతో ఇంటికి పంపించేశారు. అప్పుడే వ్యా  దెబ్బ తినడంతో అమ్మ, నాన్న బెంగతో  మూశారు. ఆ సంగతి తెలిసి అమెరికానించి వ  అక్క నగా నట్రా తీసుకొని తనకింక ఆ కుటు  ఎటువంటి సంబంధం లేదని చెప్పేసి వెళ్లిపో  అన్ని విధాలుగా చితికిపోయి అనాథగా నిలబడి  మా ఫ్యామిలీ డాక్టరు ప్రభు ఆదుకున్నాడు. అ నాన్నగారి సాయంతో చదువుకొని పైకి వచ్చి మం రుగా పేరు తెచ్చుకున్నాడు. ఆ కృతజ్ఞతతో  దీసి ట్రీట్‌మెంటు ఇప్పించి మామూలు  చేశాడు. అప్పులన్నీ తీర్చగా మిలిగిన క  డబ్బుతో నాకొక సింగిల్ బెడ్ రూము ఫ్లా పెట్టాడు. బ్రతుకు తెరువు కోసం ఏదైనా  ప్రారంభించాలనుకొని లోను కోసం బ్యాంకు ప్పుడు వివేక్‌తో పరిచయం కలిగింది. మాటల్ల నీ ఫ్రెండని తెలిసింది. నా అభిరుచికి తగినట్లు  పెట్టుకొని నిలద్రొక్కుకోవటానికి వివేక్  సహాయం చేశాడు. డాక్టరు ప్రభు, వివేక్ నా  మేలును ఎప్పటికీ మర్చిపోలేను. వాళ్ల ఋణం  లేను'' అన్నాడు సుధీర్ డగ్గుత్తికతో.

"నువ్వు మంచిదారిలో నడుస్తూ వృద్ధిలో  వాళ్లను సంతోషపెడితే వాళ్ల ఋణం తీర్చుకు  అన్నాను.

"ఎప్పుడూ నువ్వే ఫస్టు ర్యాంకు తెచ్చుకు  వని అసూయపడి దిగజార్చాలని చూశాను  క్షమించు వాసూ!'' అన్నాడు సుధీర్.

"బాధపడకు సుధీర్! నువ్వు  ప్రయత్నం చేసినా నేను తప్పుదారి  కదా! అలాగ దారి తప్పకుండా చేసి  మీరంతా నన్ను హేళన చేసి అవ  ఉంటే, సపోర్టుగా నిలబడి కృంగిపో  చూసినవాడూ ఎవరనుకున్నావు?  అన్నాను.

"వెళ్లొస్తాను సుధీర్! ఆల్ ది  అంటూ చేయి కలిపి చెప్పేసి బైటకు న  'వివేక్ యూ ఆర్ రియల్లీ గ్రేట్'  కుంటూ.

